సీఎంకు శుభాకాంక్షలు



ఘట్‌కేసర్: సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత



ఉప్పల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత మందుముల పరమేశ్వర్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు కేంద్ర మంత్రి పర్యటన

మేడ్చల్ రూరల్: మేడ్చల్ మండలంలోని బుధవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పర్యటించనున్నట్లు బీజేపీ మండల నాయకులు తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని రావల్‌కోల్, సైదోనిగడ్డ తండా గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు.

ప్రజా సేవకే పాలన



తూంకుట మున్సిపాలిటీలో ప్రజాపాలనను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్



అలియాబాద్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు, నాయకులు

శామీర్‌పేట్: తూంకుంట మున్సిపాలిటీలోని 6వ వార్డు, 13వ వార్డుల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మూడుచింతలపల్లిలో అదనపు కలెక్టర్..

మూడుచింతలపల్లి మండలం, కొల్తూర్, నారాయణపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించారు. ప్రజాపాలన నిర్వహణ తీరును పరిశీలించారు. అలియాబాద్, కొల్తూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాల్లో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తోందని వివరించారు.

జవహర్‌నగర్‌లో ప్రజాపాలనకు స్పందన

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాపాలన కేంద్రాలను మంగళవారం కమిషనర్ రామలింగం మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజాపాలనకు విశేష స్పందన లభిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన

మేడ్చల్ రూరల్: మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతోంది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయ గ్రామంలోని సర్వే నెంబర్ 30లో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడాలని కౌన్సిలర్ హంసారాణి, బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. కాగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో 4వ రోజు నిర్వహించిన ప్రజాపాలనలో 438 దరఖాస్తులు స్వీకరించినట్లు కమిషనర్ రాములు తెలిపారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

కీసర: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్: ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించేందుకు మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ప్రతాపసింగారం, ఘనాపూర్‌లో సర్పంచులు గోపాల్‌రెడ్డి, శివశంకర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతాపసింగారంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఘనాపూర్‌లో ఆర్డీఓ రాజేశ్ పరిశీలించారు. ఎంపీడీఓ అరుణ, నాయబ్ తహసీల్దార్ సందీప్‌రెడ్డి, ఉప సర్పంచ్ పరమేశ్‌గౌడ్, కాంగ్రెస బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు మమత, రూప్‌సింగ్, సత్తయ్యగౌడ్, రాజుగౌడ్, గోవర్ధన్‌గౌడ్, కుమార్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



ఘనాపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి,



జవహర్‌నగర్‌లో కమిషనర్ రామలింగం

అన్నోజిగూడలో అండర్‌పాస్ స్థల పరిశీలన



అన్నోజిగూడలో ఎన్టీపీసీ చౌరస్తాను పరిశీలిస్తున్న డా.లక్ష్మణ్

పోచారం: అన్నోజిగూడలోని ఎన్టీపీసీ చౌరస్తా వద్ద అండర్ పాస్ నిర్మించాలని ప్రజల నుంచి డిమాండ్ రావడంతో ఆ ప్రాంతాన్ని రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ మంగళవారం పరిశీలించారు. అండర్ పాస్ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు రాజీవ్ గృహకల్ప కాలనీవాసులు లక్ష్మణ్‌కు వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ కొండల్‌రెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శోభాయాత్రలో సాయిధామం పీఠాధిపతి



భోగారంలో శోభాయాత్రలో సాయిధామం పీఠాధిపతి శ్రీరామనంద ప్రభుజీ తదితరులు

కీసర: భోగారం గ్రామంలో మంగళవారం శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర అక్షింతల శోభాయాత్ర కార్యక్రమంలో సాయిదత్త శ్రీసాయిధామం పీఠాధిపతులు స్వామి శ్రీరామానందప్రభుజీ పాల్గొన్నారు. ఈనెల 22న అయోధ్యలో రామమందిర ప్రారంభం సందర్భంగా శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో అక్షింతల శోభాయాత్ర నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని సాయిధామం పీఠాధిపతులు శ్రీరామనందప్రభుజీ అన్నారు. సర్పంచ్ సుంకరి కవితాజైహింద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అక్షింతల శోభాయాత్ర



రాజబొల్లారం గ్రామంలో శోభాయాత్రలో నాయకులు, గ్రామస్తులు

మేడ్చల్ రూరల్: మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు మండలంలోని గ్రామాల్లో ఘనంగా అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతల ఊరేగింపు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభించి ప్రధాన వీధుల్లో ఊరేగించారు. బీజేపీ నాయకులు, హిందువులు, భక్తులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారుల బారులు



రాయిలాపూర్ గ్రామంలోని పెట్రోల్ బంక్ వద్ద వాహనదారుల రద్దీ

మేడ్చల్ రూరల్: కేంద్ర చేపట్టిన మోటారు వాహనాల చట్ట సవరణను నిరసిస్తూ రాష్ట్రంలో ఆయిల్ ట్యాంకర్ల యజమానులు ధర్నా చేపట్టారనే వార్తలతో వాహనదారులు పెట్రోల్ బంక్‌లకు పరుగులు పెట్టారు. ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు ధర్నా నిర్వహిస్తే పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందని సోషల్ మీడియాలో వార్తలు రావడంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి వాహనదారులు సమీపంలోని పెట్రోల్ బంక్‌లకు చేరుకుని బారులు తీరారు. పలు పెట్రోల్ బంక్‌ల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాయంత్రం ఆయిల్ ట్యాంకర్ల అసోసియేషన్ ట్యాంకర్ల సమ్మె లేదని, పెట్రోల్ కొరతపై కంగారు పడాల్సిన అవసరం లేదని ప్రకటన చేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

పెట్రోల్ బంకుల వద్ద వాహనదారుల క్యూ

కీసర: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాహనాల చట్టసవరణ బిల్లుకు నిరసనగా పెట్రోల్ ట్యాంకర్ల డ్రైవర్ల సమ్మె కారణంగా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందన్న పుకార్ల నేపథ్యంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలతో పాటు నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో మంగళవారం పెట్రోల్, డీజిల్‌ల కోసం వాహనదారులు ఒక్కసారిగా ఎగబడ్డారు. కొన్ని పెట్రోల్ బంకుల వద్ద నోస్టాక్ బోర్డులు కన్పించగా, మరి కొన్ని పెట్రోల్‌బంకుల వద్ద వాహనదారులు క్యూకట్టారు.



కీసరలో పెట్రోల్ బంకుల వద్ద క్యూకట్టిన వాహనాలు

చికిత్సపొందుతున్న యాచకుడి మృతి

పోచారం: వాహనం ఢీ కొనడంతో గాయపడిన యాచకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోచారం పోలీస్ స్టేషన్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం సమయంలో అన్నోజిగూడలోని ఎన్టీపీసీ చౌరస్తా వద్ద వేగంగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఓ యాచకుడు(40) ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని స్థానికుల సాయంతో చికిత్స కోసం 108 వాహనంలో గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అదృశ్యం

జవహర్‌నగర్: బాలిక అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ మల్లికార్జునగర్‌లో నివసించే నాయుడు నగేష్, భార్య కాశీ ముగ్గురు పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. వీరి కుమార్తె భవానీ(17) చదువు ఆపేసి తల్లితో కలిసి ఇళ్లలో పనిచేసేందుకు వెళ్లేది. ఈ నెల 1వ తేదీన పనికి వెళ్లిన తల్లీకూతుర్లు పక్కపక్కన ఇంట్లో పనిచేస్తున్నారు. పని పూర్తయిన భవానీ ఎంతకీ రాకపోవడంతో తల్లి కాశీ ఆ ఇంటికి వెళ్లి అడగ్గా ఎవరికో ఫోన్ చేసి బయటకు వెళ్లిందని ఇంటి యజమాని చెప్పారు. దీంతో భవానీ ఆచూకీ కోసం పలుచోట్ల వెతికినా లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవానీ తరచూ గుర్తు తెలియని వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడేదని, అతడిపై అనుమానం ఉందని తల్లి కాశీ తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను వేధిస్తున్నాడని ఓ యువకుడిపై భర్త దాడి



ఓంకార్



శ్వేత

జవహర్‌నగర్: భార్యను ఓ యువకుడు వేధిస్తున్నాడనే కోపంతో భర్త రంపంతో దాడి చేసిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓంకార్ విశ్వకర్మ వృత్తి కార్పెంటర్. భార్యతో కలిసి జవహర్‌నగర్ ముత్తుస్వామి కాలనీలో దూరపు బంధువైన తులసీరాం ఇంట్లో నివసిస్తున్నారు. తులసీరాం కుమారుడు తనూ (22) ఓంకార్ భార్య పట్ల అసభ్యంగా వ్యవహరిస్తూ వేధింపులకు గురిచేశాడు. దీంతో ఓంకార్ ఆగ్రహించి..అదును కోసం వేచి చూస్తూ మంగళవారం రాత్రి భార్యతో కలిసి రంపంతో తనూపై దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు.. స్థానికులు దీనిపై పోలీసులకు సమాచారం అందించడంతో తనూని గాంధీ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. తన కుమారుడిని హత్య చేయాలని రంపంతో కొట్టిన ఓంకార్, శ్వేతలపై చర్యలు తీసుకోవాలని తనూ తండ్రి తులసీరాం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గట్టు మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

చైర్ పర్సన్ పావనీజంగయ్య



మాట్లాడుతున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య

ఘట్‌కేసర్: గట్టు మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని చైర్ పర్సన్ పావనీజంగయ్య అన్నారు. మంగళవారం గట్టు మైసమ్మ ఆలయం ఆవరణలో మున్సిపాలిటీ, కుల సంఘం పెద్దలతో అమ్మవారి జాతర నిర్వాహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించిన విధంగానే సంక్రాంతి పండగ తర్వాత వచ్చే ఆదివారం జాతరను నిర్వహించాలని తీర్మానించామన్నారు. ఈ నెల 21 జరగనున్న జాతరకు సకాలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ దాసుగౌడ్, ఈట భాగ్యలక్ష్మీ, కౌన్సిలర్ ఆంజనేయులుగౌడ్, జంగారెడ్డి, నారాయణ, భిక్షపతి, ఆంజనేయులు, జగన్, శేఖర్, సునీల్ పాల్గొన్నారు.

సమస్యలను అధికారుల దృష్టికి తేవాలి



మాట్లాడుతున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య, కమిషనర్ సాబేర్ అలీ

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో నిర్మించిన రెండు పడకల ఇళ్లను మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, కమిషనర్ సాబేర్ అలీ, లబ్ధిదారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. విద్యుత్ పనులు వైరింగ్, విద్యుత్ మీటర్ పనులు, నీటి సరఫరా పనులు తనిఖీ చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే నాయకులు, అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సతీశ్‌కుమార్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఆంజనేయులుగౌడ్, జంగయ్యయాదవ్, సిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

పీఎస్‌ఎల్‌వీ, చంద్రయాన్‌పై విద్యార్థులకు అవగాహన



పారిశ్రామిక సందర్శనలో ఎమ్మార్‌సీఈ విద్యార్థులు

మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌సీఈ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మంగళవారం పారిశ్రామిక సందర్శన నిర్వహించారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్‌సీఈ) సందర్శించగా అధ్యాపకులు విద్యార్థులకు పీఎస్‌ఎల్‌వీ, జీఎస్‌ఎల్‌వీ, చంద్రయాన్ గురించి, సాంకేతిక పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ అశోక్, సీఈసీ హెచ్ఓడీ సంపత్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మేడిపల్లి: చెత్త ఆటో వేగంగా వస్తూ బైక్‌ను ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో మహిళకు తీవ్రగాలయ్యాయి. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు..నాచారానికి చెందిన లొంపి బాబి(32) స్థానికంగా అపోలో ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం తన ద్విచక్రవాహనంపై భార్య రోజాతో కలిసి మేడిపల్లి వైపు వెళుతున్నాడు. చెంగిచర్ల వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న చెత్త వాహనం వేగంగా వస్తూ బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాబికి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్యకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే చికిత్స కోసం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లో ఓల్టేజీ సమస్యకు త్వరలో పరిష్కారం



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తూ..

కీసర: నాగారం మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో విద్యుత్ లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం చూపుతామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఈ మేరకు మున్సిపల్‌పరిధిలోని 17వ వార్డులోని సత్యనారాయణ కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, దివ్యదయాకర్‌రావు, నేతలు సాయినాథ్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు రఘుప్రసాద్, సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పోచారం: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నారపల్లిలోని లక్ష్మీనగర్‌కు చెందిన కొత్తకోట హృదయకాంత్‌రెడ్డి(34) తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీకి శనివారం వెళ్లాడు. మంగళవారం ఉదయం ఇంటికి వచ్చేటప్పటికే ఇంటి తాళం పగులగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. రెండు బంగారు ఉంగరాలు(1.4 తులాలు), కొంత నగదు చోరీ అయినట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్కల బెడదను నివారించాలని వినతి

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ స్థానికులు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. 15వ వార్డు కుమ్మరిబస్తీలో వీధి కుక్కలు దాడి చేయడంలో ఓ బాలుడికి గాయాలయ్యాయని లేఖలో తెలిపారు. ఈ విషయమై మున్సిపాలిటీలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, మాజీ వార్డు సభ్యులు దేవేందర్‌ముదిరాజ్, చంద్రశేఖర్‌గుప్తా, సుధాకర్, ప్రవీణ్‌యాదవ్, ఖయ్యుమ్, రహీం పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతి అందజేస్తున్న యాదగిరియాదవ్, దేవేందర్‌ముదిరాజ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సంజీవ్(ఫైల్)

శామీర్‌పేట్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన పుల్కంటి సంజీవ్(37), 11 ఏళ్ల క్రితం మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి వలస వచ్చి ఎంపీఎస్ఎల్ ఎంటర్‌ప్రైజెస్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేల 1వ తేదీన పని ముగించుకొని ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో కొల్తూర్‌లోని వివేకానంద విగ్రహం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ప్రమాదంలో సంజీవ్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శుభాకాంక్షల వెల్లువ



మల్లారెడ్డితో మేడ్చల్ మండల బీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డిని మంగళవారం బీఆర్ఎస్ మేడ్చల్ మండల నాయకులు కలిశారు. మల్లారెడ్డి నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రఘుపతిరెడ్డి, విష్ణుచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

శుభాకాంక్షలు

జవహర్‌నగర్: నూతన సంవత్సరం పురస్కరించుకొని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేకల అయ్యప్ప ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మెట్టు వెంకన్న తదితరులు ఉన్నారు.

సబితాఇంద్రారెడ్డితో..

కీసర: మేడ్చల్, మహేశ్వరం ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డిలను దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతిప్రణితాగౌడ్, గోధుమకుంట సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు గండి అంజయ్యగౌడ్, వరకాల పెంటయ్యగౌడ్, కార్తీక్‌గౌడ్, నర్సింహరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు



ఎమ్మెల్యే మల్లారెడ్డితో దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణితాగౌడ్ తదితరులు



మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డితో రాంపల్లి బీఆర్ఎస్ నేతలు